# రెవెన్యూ సమస్యల పరిష్కారంలో ఎందుకింత
# నిర్లక్ష్యం

- ఉన్నతాధికారులు చెప్పినా పట్టించుకునే స్థాయిలో మీరు లేరు
- పని చేయాలంటే ఉండండి.. లేదంటే మరో ప్రాంతానికి వెళ్లిపోండి
- రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యంపై ఎమ్మెల్యే పరిటాల సునీత ఆగ్రహం
- చిన్న చిన్న సమస్యలు రాజీ ధోరణిలో పరిష్కరించుకోండి
- నేటి నుంచి జరిగే రెవెన్యూ సదస్సుల్ని సద్వినియోగం చేసుకోండి

**అనంతపురం బ్యూరో డిసెంబర్ 05 నవభూమి** రెవెన్యూ సమస్యల పరిష్కారంలో అధికారుల నిర్లక్ష్యంపై రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత తీవ్ర స్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవాల్టి నుంచి రెవెన్యూ సదస్సులు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఒ?క ప్రకటన విడుదల చేశారు. గతంలో చెన్నేకొత్తపల్లి, రామగిరి, రాప్తాడు మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహించిన సమయంలో పెద్ద ఎత్తున అర్జీలు వచ్చాయన్నారు. భూసమస్యలపై వచ్చిన ఫిర్యాదులను పరిష్కరించాలని అధికారులకు చెప్పామని.. అయితే ఇప్పటి వరకు చాలా వరకు సమస్యలు అలాగే ఉన్నాయన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలు కాళ్లరిగేలా కార్యాలయాల చుట్టూ తిరిగారని.. కూటమి ప్రభుత్వంలో అలాంటి పరిస్థితి ఉండకూడదని మండలాల్లో రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తే.. ఇప్పుడు కూడా అదే నిర్లక్ష్యం కనిపిస్తోందన్నారు. చిన్న చిన్న సమస్యల పరిష్కారం కోసం కూడా నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సి వస్తోందన్నారు. కొన్ని సందర్భాల్లో ఉన్నతాధికారుల నుంచి ఆదేశాలిచ్చినా మండలాల్లో అధికారులు స్పందించడం లేదన్నారు. గతంలో లాగా నిర్లక్ష్యంగా ఉంటే సహించేది లేదని.. వారికి పని చేయడం ఇష్టం లేకపోతే మరో ప్రాంతానికి వెళ్లిపోవచ్చన్నారు. కానీ ప్రజల్ని ఇలా ఇబ్బంది పెడితే కచ్చితంగా చర్యలు ఉంటాయన్నారు. మరోవైపు భూములు విలువ పెరిగిన నేపథ్యంలో చిన్న చిన్న వాటికే వివాదాలు ఏర్పడుతున్నాయన్నారు. గ్రామాల్లో కూడా అన్నదమ్ముల మధ్య ఏర్పడిన చిన్న సమస్యల్ని ఎక్కువ చేసుకుని.. పెద్దవిగా మార్చుకుంటున్నారని ఎమ్మెల్యే సునీత అభిప్రాయపడ్డారు. మరికొన్ని చోట్ల లేని సమస్యల్ని సృష్టించుకుంటున్నారన్నారు. గ్రామాల్లో కొంత రాజీ దోరణితో సామరస్య పూర్వకంగా



పరిష్కరించుకోవాలన్నారు. ఇవాల్టి నుంచి రాప్తాడు నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. గ్రామాల వారిగా మీకు ముందస్తుగానే సమాచారం అందుతుందన్నారు. శు క్రవారం అనంతపురం రూరల్ మండలం కాటిగాని కాలువ, ఆత్మకూరు మండలం బి.యాలేరు, రాప్తాడు మండలం బొమ్మేపర్తి, చెన్నేకొత్తపల్లి మండలం కనుముక్కల, కనగానపల్లి మండలం మద్దలచెరువు, రామగిరి మండల కేంద్రంలో రెవెన్యూ సదస్సులు ఉంటాయన్నారు. ఈ సదస్సుల్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే పరిటాల సునీత సూచించారు....




06 డిసెంబర్,2024 శుక్రవారం | పేజీలు:6
www.epaper.navabhoomi.in

### జిల్లాలో నేటినుండి జనవరి 8వరకు
# రెవిన్యూ సదస్సులు

**అమలాపురం. డిసెంబర్5.( నవభూమి ప్రతినిధి)** కోనసీమ జిల్లాలో క్షేత్రస్థాయిలో భూ సంబంధిత సమస్యలను పరిష్కరించడానికి నేటి 6 నుంచి 2025 జనవరి 8 వరకు జిల్లా వ్యాప్తంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. తహసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, వీఆర్వో, మండల సర్వేయర్, ఎండోమెంట్స్ , వక్ఫ్ బోర్డ్ ,రిజిస్ట్రేషన్ ,ఫారెస్ట్ డిపార్ట్మెంట్ ల ప్రతినిధులతో కూడిన బృందాలు ప్రతి గ్రామంలో పర్యటించి రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూ సంబంధిత సమస్యలపై ప్రజల నుంచి వినతులను స్వీకరిస్తారన్నారు. ప్రత్యేకంగా 22%ఖ%, ఫ్రీహోల్డ్ భూములకు సంబంధించి భూ ఆక్రమణల పై సమస్యలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకువచ్చి పరిష్కారాలు పొందాలని ప్రజలకు సూచించారు. ప్రజలు ఇచ్చిన అర్జీలను గ్రీవెన్స్ రెడ్రసెల్ పోర్టల్ లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మాడ్యూల్లో ఎప్పటికప్పుడు నమోదు చేయడం జరుగు తుందని గ్రామస్థాయిలో షెడ్యూలు ప్రకటించి, సదస్సు నిర్వహణకు ముందే సదరు గ్రామానికి సంబంధిత అధికారులు సమాచారం ఇస్తారని. భూ వివాదాలు తగ్గించేలా రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తారని భూ సమస్యల పరిష్కారానికి ప్రజల నుంచి ఎటువంటి రుసుము వసూలు చేయరనిసంబంధిత రెవెన్యూ గ్రామంలో ముందుగానే ప్రకటించిన తేదీలో ఉదయం 9 గంటలకు రెవెన్యూ సదస్సులు ప్రారంభమవుతాయన్నారు. సంబంధిత మండల తహసిల్దార్ రెవెన్యూ గ్రామంలో అన్ని ప్రాంతాలను పర్యటించి గ్రామసభ లేదా రెవెన్యూ సదస్సులు జరిగే ప్రాంతంలో ఈ సదస్సులు యొక్క ఉద్దేశం ఏమిటో ప్రజలకు వివరిస్తారన్నారు. అనంతరం ఫిర్యాదు దారుల నుంచి అర్జీలను స్వీకరించి వారికి అక్నాలెడ్జిమెంట్

కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్



ఇస్తారన్నారు. వీలైతే సంబంధిత సమస్యకు సంబంధించి క్షేత్రస్థాయి విచారణ అక్కడే జరుపుతారని..లేనిపక్షంలో ఏ రోజున ఏ సమయంలో తహసిల్దార్ నేతృత్వంలోని బృందం విచారణ జరుపుతారో ప్రకటిస్తారన్నారు. రీ సర్వే జరిగిన గ్రామాలలో కొత్తగా తయారుచేసిన ఆర్ఓను చదివి వినిపించి సమస్యలు ఏదైనా ఉంటే నమోదు చేసుకుంటారన్నారు. భూ సంబంధిత వివాదాలు గ్రామంలో ఏవైనా ఉంటే సంబంధిత వ్యక్తులు తహసిల్దార్ సమక్షంలో ఒక ఒప్పందానికి వచ్చే విధంగా చర్యలు తీసుకుంటారన్నారు. రాష్ట్రస్థాయి బృందాలు రెవెన్యూ సదస్సులు అందిన ఫిర్యాదులను ఆన్లైన్ ద్వారా మానిటర్ చేయడం జరుగుతుందని. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల్లో భూ సమస్యలున్న ప్రజలు పాల్గొని తమ సమస్యలకు పరిష్కారాలు పొందాలని కలెక్టర్ తెలిపారు.

### క్రీడలతో మానసిక
# ఉల్లాసాన్ని కలిగిస్తాయి



2

# లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యం



3

# గోపన్నపాలెంలో సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ 8వ తేదీన ప్రారంభం

## ఇండియన్ సర్టిఫికెట్ ఆఫ్ సెకండరీ ఎడ్యుకేషన్ జిల్లాలోనే నూతన విద్యా విధానంలో బోధన









**దెందులూరు.డిసెంబర్ 5 నవభూమి** గ్రామీణ ప్రాంతాల్లో వైద్యం .విద్యావ్యాప్తికి ప్రత్యేక చర్యలు తీసుకుంటుని అత్యాధునిక విధానంతో పాఠశాలలను నిర్మించి కృషి చేస్తున్నామని దీనిలో భాగంగా మండలంలోని గోపన్నపాలెం గ్రామపంచాయతీ పరిధిలోని సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ ను ఈనెల ఎనిమిదో తేదీన ఆదివారం సాయంత్రం ఐదు గంటల 30 నిమిషాలకు ప్రారంభిస్తున్నామని సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ కరెస్పాండెంట్ బ్రదర్ జోసఫ్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా బ్రదర్ జోసఫ్ కుమార్ మాట్లాడుతూ జిల్లాలోని ఎక్కడా లేని విధంగా ఐ. సి. ఎస్ .ఈ సిలబస్ తో నర్సరీ నుండి మూడో తరగతి వరకు అత్యంత ఆధునిక. ఆకర్షణీయమైన నూతన భవనాలను ఏర్పాటు చేసి పాఠశాలతో పాటు మంచి టాలెంట్ అత్యంత ప్రతిభ కలిగిన ఉపాధ్యాయులతో సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూలు నిర్వహిస్తున్నామని ఈ స్కూల్ ప్రారంభోత్సవానికి దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్. దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు). సెయింట్ ఫ్రాన్సిస్ గ్లోబల్ స్కూల్ సంస్థల ప్రొవెన్షియల్ బ్రదర్ అలెగ్జాండర్. వైస్ ప్రొవెన్షియల్ బ్రదర్ టైటాస్. కౌన్సిల్స్ మర్యాదాసు జోసఫ్ పిటి. పౌల్ డీజోజా లు పాల్గొని ప్రారంభోత్సవం చేస్తారని గోపన్నపాలెం గ్రామం తో పాటు శివారు గ్రామాల ప్రజ లు సద్వినియోగం చేసుకుని విద్య వ్యాప్తికి కృషి చేయాలని బ్రదర్ జోసఫ్ కుమార్ తెలిపారు .

# జడ్పీలో ఘనంగా బీసీ సంఘం రాష్ట్ర నాయకులు అచ్యుత్ గౌడ్ జన్మదిన వేడుకలు

**దెందులూరు డిసెంబర్ 4 నవభూమి** ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో గౌడు కులస్తుల అభివృద్ధి తో పాటు గౌడ్ సంఘం అభివృద్ధి సంక్షేమం తో పాటు బిసి ల ఐక్యతా కు విశేష కృషి చేసిన గౌడ్ సంఘం రాష్ట్ర నాయకులు అచ్యుత్ గౌడ్ జన్మదిన వేడుకలు అంగరంగ వైభవంగా జరిగాయి. ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంట పద్మశ్రీ ప్రసాద్ రావు. బీసీ సంఘం నాయకులు ఆధ్వర్యంలో బీసీలు అభివృద్ధి సంక్షేమాన్ని కృషి చేసిన అచ్యుత్ గౌడ్‌ను జడ్పీ భవన్ లో ఘంటా ప్రసాద్ రావు ఆధ్వర్యంలో ఏలూరు జిల్లా సీనియర్ బీసీ నాయకులు శ్రీ అచ్చుత్ గౌడ్ జన్మదిన వేడుకలు నిర్వహించారు.మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు తదితరులు పలువూరు బిసి.గౌడ సంఘం నాయకులు పాల్గొన్నారు



# క్రీడలతో మానసిక ఉల్లాసాన్ని కలిగిస్తాయి

- బీవీ స్మారక అంతరాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన : ఎమ్మెల్యే డాక్టర్ బీవీ

**ఎమ్మిగనూరు,డిసెంబర్ 05 (నవభూమి):** మానసిక శరీర ఉల్లాసాన్ని కలిగిస్తాయని ఎమ్మిగనూరు ఎమ్మెల్యే బీవీ జయ నాగేశ్వర్ రెడ్డి అన్నారు.ప్రతి ఏడాది జరిగే శ్రీ నీలకంటేశ్వర స్వామి జాతర సందర్భంగా మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి స్మారక అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. ముందుగా మాజీ సీఎం ఎన్టీఆర్ మాజీ మంత్రి బీవీ మోహన్ రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ మేరకు క్రికెట్ టోర్నమెంట్ ఆర్గనైజర్ లు ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి భారీ గజమాలతో సన్మానించారు. అనంతరం ఎమ్మెల్యే డాక్టర్ బీవీ జయనాగేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ గత 8 ఏళ్ల నుండి బీవీ మోహన్ రెడ్డి స్మారక క్రికెట్ టోర్నమెంట్ ను ఎమ్మిగనూరు క్రీడాకారుల కోసం నిర్వహిస్తున్నామని తెలిపారు. 2019 వైసీపీ అధికారం వచ్చాక క్రీడా పోటీలకు కూడా రాజకీయం చేసిందని మండిపడ్డారు. టోర్నమెంట్ నిర్వహించడానికి వైసిపి మైదానం కూడా ఇవ్వలేదన్నారు. క్రీడాకారులు ప్రోత్సహించాలంటే ఒక టీడీపీ ప్రభుత్వంతో సాధ్యమవుతుంది అన్నారు. ప్రతి క్రీడాకారుడు ఓటమి గెలుపును సమానంగా స్వీకరించి ముందుకు పోవాలని సూచించారు. ఎమ్మిగనూరు క్రీడాకారుల పాటు అంతర్రాష్ట్ర క్రికెట్ టోర్నమెంట్ లో దాదాపు 136 జట్లు రావడం సంతోషకరమన్నారు. రాష్ట్ర జాతీయ స్థాయిలో రాణించాలని క్రీడాకారులను సూచించారు. అనంతరం క్రికెట్ ఆడి ఎమ్మెల్యే బీవీ జయనాగేశ్వర రెడ్డి, క్రికెట్ ఆడి టోర్నమెంట్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ ఆర్గనైజర్లు సురేష్ చౌదరి, రంగస్వామి గౌడ్, దోమ భీమేష్, ముల్లా జహీర్ అహ్మద్,ముగతి భార్గవ్ యాదవ్, బసరుకోడు వీరేంద్ర, కృష్ణ తేజ నాయుడు, సోగనూర్ రాఘవేంద్ర, శంకర్ గౌడ్, అమనుల్లా, యు. రఘు, నాగలదిన్నె సుధీర్, టిడిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## కామ్రేడ్ సిహెచ్ శంకరరావు గెలుపు..రైల్వే కార్మికుల

# సమస్యల పరిష్కారానికి మలుపు

- రైల్వే కార్మికుల సమస్యలపై నిరంతరం పోరాటం చేసే ఏకైక యూనియన్ "ఎస్‌సిఆర్‌ఎంయు"
- రైల్వే కార్మికులకు ఏ సమస్య వచ్చినా అండగా ఉండి.. పోరాడే యూనియన్ "ఎస్‌సిఆర్‌ఎంయు"
- ఆశీర్వదించండి.. కామ్రేడ్ సిహెచ్ శంకరరావు ను అత్యధిక మెజార్టీతో గెలిపించండి
- కామ్రేడ్ సిహెచ్ శంకరరావు అత్యధిక మెజార్టీతో గెలవడం ఖాయం
- ఎస్‌సిఆర్‌ఎంయు గూడూరు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు

**గూడూరు,డిసెంబర్ 5, (నవభూమి)::** సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ, ఏఐఆర్‌ఎఫ్ ట్రెజరర్ కామ్రేడ్ సిహెచ్ శంకరరావు గెలుపు.. రైల్వే ఉద్యోగస్తుల సమస్యల పరిష్కారానికి మలుపు అని.. రైల్వే ఉద్యోగస్తులందరూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ,ఏఐఆర్‌ఎఫ్ ట్రెజరర్ కామ్రేడ్ సిహెచ్ శంకరరావు ఆశీర్వదించి.. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గూడూరు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వరావు కోరారు. దేశవ్యాప్తంగా రైల్వే ఉద్యోగులకు జరుగుతున్న ఎన్నికల్లో భాగంగా గూడూరు బ్రాంచ్ లో కూడా ఎన్నికలు సజావుగా జరిగాయి.ఈ సందర్భంగా సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గూడూరు బ్రాంచ్ ప్రధాన కార్యదర్శి ఎం నాగేశ్వరరావు మాట్లాడుతూ రైల్వే ఉద్యోగులకు ఏ సమస్య వచ్చినా.. అండగా ఉండి.. సమస్యల పరిష్కారానికి నిరంతరం పోరాడే ఏకైక యూనియన్ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ అని తెలియజేశారు.రైల్వే ఉద్యోగస్తుల సమస్యలపై గతంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ఎన్నో పోరాటాలు చేసి.. పలు సమస్యలను సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ పరిష్కరించిందని గుర్తు చేశారు.రైల్వే ఉద్యోగులు అందరూ ఓటు వేసే సమయంలో ఒక క్షణం ఆలోచించి.. రైల్వే ఉద్యోగులకు అండగా ఉంటూ.. సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తున్న సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ ను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.డిసెంబర్ 6వ తేదీన రైల్వే రన్నింగ్ ఉద్యోగస్తులకు ఓటింగ్ జరుగుతుందని.. రైల్వే రన్నింగ్ ఉద్యోగస్తులందరూ సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ జనరల్ సెక్రెటరీ,ఏఐఆర్‌ఎఫ్ ట్రెజరర్ కామ్రేడ్ సిహెచ్ శంకరరావు ఆశీర్వదించి.. అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సౌత్ సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ గూడూరు బ్రాంచ్ అధ్యక్షులు రవికుమార్,కోశాధికారి సిహెచ్ మనోహర్,సౌత్‌సెంట్రల్ రైల్వే మజ్దూర్ యూనియన్ నాయకులు, పాల్గొన్నారు.



# ఇంటర్ విద్యార్థులకు మధ్యాహ్న భోజనంపై ఎమ్మెల్యే దగ్గుపాటి హర్షం

**కరవు జిల్లా విద్యార్థులకు ఇది ఎంతగానో ఉపయోగపడుతుంది**

**మంత్రి నారా లోకేష్ ఇచ్చిన మాట నిలబెట్టుకునే నాయకుడు**

**అర్బన్ నియోజకవర్గ విద్యార్థుల తరుపున మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు**



**అనంతపురం డిసెంబర్ 05 నవభూమి** రాష్ట్రంలోని ప్రభుత్వ కళాశాలల్లో హాజరుశాతం, విద్యాప్రమాణాల మెరుగుదల కోసం ఇంటర్మీడియట్ విద్యార్థులకు కూడా మధ్యాహ్న భోజనం అందించాలని మంత్రి నారా లోకేశ్ నిర్ణయం తీసుకున్న నిర్ణయంపై అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ హర్షం వ్యక్తం చేశారు. ఈ పథకం అమలు చేయడంపై విద్యార్థి లోకం హర్షం వ్యక్తం చేస్తోందని ఆయన ఒక ప్రకటనలో తెలియజేశారు. అనంతపురం జిల్లా కేంద్రంలో విద్యనభ్యసించడానికి చుట్టుప్రక్కల ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున విద్యార్థులు వస్తుంటారన్నారు. ఇందులో ఇంటర్ విద్యార్థులకు సాయంత్రం వరకు తరగతులు ఉంటాయన్నారు. పేదరికం వలన చాలా మంది మధ్యాహ్నం భోజనం చేసే పరిస్థితి ఉండేది కాదన్నారు. కరవు ప్రాంతమైన అనంతంపురం జిల్లాలో ఇలాంటి పరిస్థితి ఎక్కువగా కనిపిస్తోందన్నారు. గతంలో విద్యార్థి సంఘాలు తన దృష్టికి తీసుకొచ్చిన అంశాలను మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్లినట్టు వివరించారు. విద్యార్థుల ఇబ్బందులను గుర్తించిన మంత్రి లోకేష్ ఇంటర్ కళాశాలల్లో మధ్యాహ్న భోజనం అమలు చేయాలని నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషాన్నిచ్చిందన్నారు. ఇది కేవలం పేద పిల్లల ఆకలి తీర్చడమే కాకుండా డ్రాప్ అవుట్స్ కూడా కొంత మేర తగ్గే అవకాశం ఉందన్నారు. అందుకే అర్బన్ నియోజకవర్గంలోని విద్యార్థి లోకం తరుపున మంత్రి లోకేష్ కు కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్టు తెలిపారు. తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఒక్కో హామీ అమలు చేసుకుంటూ వస్తున్నామని.. తాజాగా ఈ నిర్ణయం ద్వారా మంత్రి లోకేష్ ఇచ్చిన మాట తప్పే వ్యక్తి కాదన్న అభిప్రాయం అందరిలో కల్గిందని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ పేర్కొన్నారు..

# ప్రజల అభివృద్ధి సంక్షేమం కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలి

### జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ

**అనంతపురం డిసెంబర్ 05 నవభూమి** నగరంలోనిజిల్లా ప్రజా పరిషత్ కార్యాలయ ప్రాంగణంలోని డి.పి.ఆర్.సి సమావేశ భవనంలో నిర్వహించిన రెండు రోజుల డి.పి.ఆర్.సి లెవెల్ ట్రైనింగ్ ఆన్ 9 థీమ్స్ ఆఫ్ యల్.యస్.డి.జి శిక్షణా కార్యక్రమాన్ని ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ జ్యోతి ప్రజ్వలన గావించి ప్రారంభించారు. అనంతరం ఇటీవల కంబదూరు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా పనిచేస్తున్న పంచాయితీ కార్యదర్శి రాఘవేంద్ర మరణించడంతోరెండు నిమిషాలు మౌనం పాటించి సంతాపాన్ని తెలియజేశారు. అనంతరం చైర్ పర్సన్ బోయగిరిజమ్మ మాట్లాడుతూ ప్రజా సేవలో ప్రజలతో నేరుగా వారి సంక్షేమం అభివృద్ధి కోసం సేవలు అందిస్తున్న అధికారులు వారి నైపుణ్యాలను, విషయ పరిజ్ఞానన్ని ఎప్పటికప్పుడు ఇలాంటి శిక్షణా కార్యక్రమాల ద్వారా పెంపొందించు కుంటూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ ముఖ్యకార్య నిర్వహణ అధికారి వెంకట సుబ్బయ్య శిక్షణా కార్యక్రమ అబ్సర్వర్లు, వివిధ శాఖల్ జిల్లా అధికారులు,విస్తరణాధికారులు , ఇతర అధికారులు పాల్గొన్నారు.




# లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యం

- అర్బన్ కార్యాలయంలో లక్ష రూపాయిలు అందజేసిన లక్ష్మీ నరసింహులు
- పద్మశాలి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు
- సొంత ఖర్చులతో పేదలకు సభ్యత్వాల నమోదు



**అనంతపురం డిసెంబర్ 05 నవభూమి** అనంతపురం అర్బన్ నియోజకవర్గంలో లక్ష సభ్యత్వాల నమోదే లక్ష్యంగా పని చేస్తున్నామని పద్మశాలి సంక్షేమ, అభివృద్ధి కార్పొరేషన్ డైరెక్టర్ లక్ష్మీనరసింహులు అన్నారు. 10వ డివిజన్ లో ఇప్పటికే 5వందల సభ్యత్వాలు పూర్తి చేసినట్టు ఆయన వివరించారు. అయితే తమ కాలనీలో టీడీపీలో సభ్యత్వం తీసుకునేందుకు చాలా మంది ఉత్సాహం చూపుతున్నారని.. కానీ వారు సభ్యత్వ నమోదు రుసుము చెల్లించలేకపోతున్నారన్నారు. అందుకే తానే సొంత ఖర్చులతో సభ్యత్వాల నమోదు చేయిస్తున్నట్టు వివరించారు. ఇందుకోసం లక్ష రూపాయలను అర్బన్ కార్యాలయంలో టీడీపీ నాయకులు కోనంకి గంగారామ్, వ్యక్తిగత కార్యదర్శి శ్రీధర్ లకు అందించారు. సభ్యత్వ నమోదు ఉంటే రెండేళ్ల పాటు పేదలకు ఐదులక్షల వరకు బీమా సౌకర్యం ఉంటుందన్నారు. వారంతా టీడీపీ వెంట ఎప్పటి నుంచో నడుస్తున్నారని అందుకే వారి కోసం తన వంతుగా సాయంగా ఇది చేస్తున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో మెంబర్షిప్ కోఆర్డినేటర్ విష్ణు, రజక ఫెడరేషన్ స్టేట్ డైరెక్టర్ పరమేశ, నాయీబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ కడియాల కొండన్న, రాహుల్, సందేశ్ తదితరులు పాల్గొన్నారు.

### విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే

# కూటమి ప్రభుత్వం లక్ష్యం

**బాపట్ల – నవభూమి :** ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడమే కూటమి ప్రభుత్వం లక్ష్యమని జిల్లా ఇంచార్జి మంత్రి,రాష్ట్ర గృహ నిర్మాణ,సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్,రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్‌లు గురువారం బాపట్లకు చేరుకున్నారు.జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళితో కలిసి బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు,సభా వేదిక ఏర్పాట్లను మంత్రులు పరిశీలించారు.మెగా విద్యార్థుల పేరెంట్స్,టీచర్స్ మీటింగ్‌కి హాజరయ్యేందుకు వస్తున్నందున పాఠశాల తరగతి గదులు,విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు,తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ,ఏర్పాట్లను అడిగి తెలుసుకున్నారు.వర్షం వస్తే కార్యక్రమానికి ఇబ్బందులు లేకుండా ఏర్పాటు చేసుకోవాలన్నారు.సభా వేదిక,ప్రాంగణం ఏర్పాట్లను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు.పాఠశాలలో 919 మంది విద్యార్థులు నమోదు కాగా,ప్రస్తుతం 818 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారని మంత్రులకు కలెక్టర్ వివరించారు.తరగతి గదుల విశాలత లేకపోవడంతో విద్యార్థుల తల్లిదండ్రుల సమావేశానికి ఇబ్బందులు రాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని సూచించారు.పిఎ సిస్టం నడిపించడంలో అవాంతరాలు రాకుండా చర్యలు తీసుకోవాలని సమాచార శాఖ ఏడిని ఇంచార్జి మంత్రి ఆదేశించారు.మీడియా పాసుల ఇవ్వడంలో సమస్యలు రాకుండా చూడాలన్నారు.పాఠశాల ప్రాంగణమంతా కలియతిరిగారు.రాష్ట్రవ్యాప్తంగా డిసెంబర్ 7వ తేదీన మెగా పేరెంట్స్,టీచర్స్ మీటింగ్‌లు ప్రారంభమవుతాయని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి తెలిపారు.బాపట్లలో నిర్వహించే రాష్ట్రస్థాయి కార్యక్రమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, విద్యాశాఖ,హెచ్ ఆర్ డి మంత్రి నారా లోకేష్ హాజరవుతున్నారని మంత్రి చెప్పారు.ఈ కార్యక్రమానికి విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులందరూ హాజరై జయప్రదం చేయాలని కోరారు.పాఠశాలల అభివృద్ధి, పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం పెంపొందించడానికే రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో పనిచేస్తుందన్నారు. పాఠశాలల్లో విద్యార్థులు ఎలా చదువుతున్నారు, ఏ రంగాల్లో ఆసక్తితో ఉన్నారనే అంశాలను గుర్తించడం కార్యక్రమం ముఖ్య ఉద్దేశం అన్నారు. విద్యార్థులు నిర్లప్తంగా ఉంటే అందుకు కారణాలు, వారిలో అసంతృప్తి,ఏ సబ్జెక్టులలో బలహీనంగా ఉన్నారో గుర్తించి వారిని సరైన మార్గాలోకి తెచ్చేలా తల్లిదండ్రులతో చర్చించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.విద్యార్థులలో క్రమశిక్షణ నేర్పేలా తల్లిదండ్రులకు వ్యక్తిగత క్రమశిక్షణ అలవర్చడం,వారి నుంచి సూచనలు, సలహాలు తీసుకుంటామన్నారు.ఎన్.సి.ఆర్.టి నిబంధనల ప్రకారం పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందో లేదో క్షేత్రస్థాయిలో పరిశీలించి, విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటుందని జిల్లా ఇంచార్జి మంత్రి కొలుసు పార్థసారథి చెప్పారు.పాఠశాలల్లో ఉపాధ్యాయుల నియామకం,సరైన విధానంలో విద్యాబోధన సాగుతుందో లేదో తెలుసుకుంటామన్నారు. పిల్లల చదువులు, వ్యక్తిత్వ వికాసం, నాణ్యమైన విద్యాబోధన అందించే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు.పాఠశాల అభివృద్ధిలో భాగస్వాముల్కైన పూర్వ విద్యార్థులను గుర్తించి ఆహ్వానించడం,అభినందించడం ద్వారా వారిని ప్రోత్సహించినట్లు అవుతుందన్నారు.మరింత మంది ముందుకు వచ్చే అవకాశం ఉంటుందన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా ప్రజా ప్రతినిధులు ఎవరి నియోజకవర్గాలలో వారు ఈ తల్లిదండ్రుల సమావేశానికి హాజరు కావాలని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశించిందన్నారు.ఎక్కడా రాజకీయ పార్టీల ప్రమేయం లేకుండా సాదాసీదాగా రాష్ట్ర ముఖ్యమంత్రి కార్యక్రమం నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు.రాజకీయ పార్టీ నాయకులు పాల్గొనడం,పార్టీ జెండాలు,బ్యానర్లు,ఫ్లెక్సీలు ఏర్పాటు చేయడం వంటివి లేకుండా పూర్తిగా తల్లిదండ్రులతోనే ఈ సమావేశం జరిగేలా ప్రణాళికల రూపొందించినట్లు వివరించారు.కేవలం విద్యార్థులు,విద్యార్థుల తల్లిదండ్రులను దృష్టిలో ఉంచుకొని రాష్ట్రవ్యాప్తంగా సర్వసాధారణంగానే సమావేశాలు నిర్వహించడానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందన్నారు. 2014 నుంచి 2019 వరకు బాపట్ల ఉన్నత పాఠశాలలో విద్యార్థుల ఫలితాలు 90 శాతానికి పైగా ఉన్నాయని చెప్పారు.ప్రస్తుతం 29 శాతానికి పడిపోయాయని మంత్రి చెప్పారు. విద్యాభివృద్ధి అంటే మౌలిక సదుపాయాలు మాత్రమేకాదని,నిబంధనల మేరకు ఉపాధ్యాయులను నియమించడం,విద్యా బోధనపై దృష్టి సారించడం ప్రభుత్వ ముఖ్య ఉద్దేశం అని మంత్రి వివరించారు.ఈ కార్యక్రమంలో బాపట్ల,చీరాల,పర్చూరు ఎమ్మెల్యేలు వేగేశన నరేంద్ర వర్మ,ఎంఎం కొండయ్య,ఏలూరి సాంబశివరావు, జిల్లా ఎస్పీ తుషార్ దూడి,జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్,బుడా చైర్మన్ రాజశేఖరబాబు,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డి,అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.





# రైతు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేస్తాం

## జిల్లా ఇన్చార్జి మంత్రి పార్థసారథి

**బాపట్ల –నవభూమి :** రైతుల వద్ద నుంచి ప్రతి ధాన్యపు గింజను కొనుగోలు చేసే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని జిల్లా ఇన్చార్జి మంత్రి కొలుసు పార్థసారథి స్పష్టం చేశారు.గురువారం వేమూరు నియోజకవర్గంలోని జంపని,కొల్లూరులో మంత్రులు పార్థసారథి,గొట్టిపాటి రవికుమార్ ,ఎమ్మెల్యే ఆనందబాబులు వరి ధాన్యాన్ని పరిశీలించి రైతులతో మాట్లాడారు. రైతులు అధైర్య పడాల్సిన పనిలేదని రైతులు పండిరచిన పంటను గిట్టుబాటు ధరకు ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని స్పష్టం చేశారు.ప్రభుత్వ నిబంధనల మేరకు 17శాతం నుండి 22శాతం వరకు తేమ ఉన్న కొనుగోలు చేయాలని ఆదేశించడం జరిగిందన్నారు.అందుకు విరుద్ధంగా మిల్లర్లు ప్రవర్తిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.జిల్లాలో 2 లక్షల 15 వేల ఎకరాలలో వరి పంటలు సాగు చేశారని ఇప్పటి వరకు 9వేల ఎకరాల్లో వరి కోతలు జరిగాయని 25 వేల టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయడం జరిగిందని ఆయన చెప్పారు.ఈ సందర్భంగా రైతులను ధాన్యం కొనుగోలు గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.రైతుల సమస్యలు విన్న మంత్రి పార్థసారథి అక్కడే ఉన్న జిల్లా జాయింట్ కలెక్టర్‌కు రైతులు ఇబ్బందులు పడకుండా సజావుగా ధాన్యం అమ్ముకునే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.రైస్ మిల్లర్లు రైతులను ఇబ్బంది పెడితే ఉపేక్షించేది లేదని మిల్లర్లనుపై చర్యలు తీసుకోవాలని సూచించారు.తేమ శాతంలో వ్యత్యాసం చూపి మిల్లర్లు రైతులు వద్ద నుంచి తరుగు రూపంలో ఎక్కువ మోతాదులో దాన్యం వసూలు చేస్తున్నారని మంత్రికి ఫిర్యాదు చేయగా అలా చేసిన మిల్లర్లపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.కొనుగోలు కేంద్రంలో చూసినటువంటి తేమ శాతానికి మిల్లర్లు కొనుగోలు చేయాలని ఆ విధంగా కాకుండా మిల్లుకు వెళ్లిన తర్వాత మళ్లీ శాతం చూడటం సహితం కాదన్నారు.ఈ విషయంపై మిల్లర్లకు సూచనలు ఇవ్వాలని జెసిని ఆదేశించారు. అనంతరం ఎమ్మెల్యే ఆనందబాబు మాట్లాడుతూ గత ప్రభుత్వంలో కొనుగోలు కేంద్రాల్లో దళారులు ప్రవేశించి రైతులను దోపిడీ చేశారని ప్రస్తుత ప్రభుత్వంలో దోపిడీదారులకు



తావు లేకుండా ప్రభుత్వమే ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్టు గుర్తు చేశారు.కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ ప్రఖర్ జైన్,జిల్లా వ్యవసాయ అధికారి వై.రామకృష్ణ,జిల్లా సివిల్ సప్లై అధికారి విలియమ్స్,రేపల్లె ఆర్డీఓ రామలక్ష్మి,మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ జొన్నలగడ్డ విజయబాబు,షేక్ హనీఫ్,కొడాలి వెంకటరావు,వట్టిప్రోలు యోబు,అమ్మిశెట్టి కిషోర్,మన్నే పసి,గొట్టిపాటి నరహరి ప్రసాద్,తాసిల్దార్ సుశీల,ఇన్చార్జి ఏడిఏ విజయ్ బాబు,మండల వ్యవసాయ అధికారి సునీత,వివిధ శాఖల అధికారులు,రైతులు పాల్గొన్నారు.

# నియామక ఉత్తర్వులను అందజేసిన జడ్పీ చైర్మన్ గిరిజమ్మ



**అనంతపురం డిసెంబర్ 05 నవభూమి** నగరంలోనిజిల్లా ప్రజా పరిషత్ కార్యాలయములోని చైర్ పర్సన్ చాంబర్ లో కారుణ్య నియామకాలలో భాగంగా పన్నెండు మందికి ఆఫీసు సబార్డినేట్లు గా నియామక ఉతర్వులను ఉమ్మడి అనంతపురము జిల్లా ప్రజా పరిషత్ చైర్ పర్సన్ బోయ గిరిజమ్మ అందజేశారు.ఈ సందర్భంగా చైర్ పర్సన్ నియామక ఉత్తర్వులు పొందిన ఉద్యోగులకు శుభాకాంక్షలు తెలియజేసి, వారు భాధ్యతతో ఉద్యోగ భాధ్యతలను నిర్వర్తించాలని దిశా నిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రజా పరిషత్ ఇంచార్జ్ ముఖ్య కార్యనిర్వహణ అధికారి వెంకటసుబ్బయ్య,ఎస్టాబ్లిష్మెంట్ సిబ్బంది పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రాలతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు



**కోసిగి.డిసెంబర్5(నవభూమి)** ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అంగన్వాడి కేంద్రాలతోనే పిల్లలకు బంగారు భవిష్యత్తు ఉంటుందని కోసిగి పంచాయతీ కార్యదర్శి తిరుమలేశ్వర రెడ్డి , కుమ్మరి గెరి ప్రాథమిక పాఠశాల హెచ్ ఎమ్ హేమంత్ కుమార్ లు అన్నారు.బుధవారం నాడు కోసిగిలోని 13 వ అంగన్వాడి సెంటర్ లో మంత్రాలయం ఐసీడీఎస్, ప్రాజెక్ట్ సీడీపీఓ నాగమణి, సూపర్వైజర్ క్యాథయిని ఆధ్వర్యంలో ఆర్లి చైల్డ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ కార్యక్రమం సెకెండ్ సెక్టార్ కు సంబంధించి 8, 10, 13, 14,15 సెంటర్లకు కలిపి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలకు వస్తున్న పిల్లలు గురించి వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించడం జరుగుతుందని వారు అన్నారు..తద్వారా పిల్లల సామర్థ్యము గురించి తల్లుల కు అవగాహన ఉంటుందని ,రాబోయే రోజుల్లో భవిష్యత్ కు మంచి పునాదులు పడే ఆకాశం ఉన్నట్లు వారు తెలిపారు.అలాగే తల్లులు సైతం ప్రభుత్వం అందిస్తున్న పౌష్టికాహారం ను సద్వినియోగం చేసుకొని సంపూర్ణ ఆరోగ్య వంతులుగా ఉండాలని కోరారు .కాగా ప్రతి నెల 5 తేదీన ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిసింది..ఇందులో కోసిగి ఎమ్ ఎల్ హెచ్ పి యువరాజు అంగన్వాడి కార్యకర్తలు లూసమ్మ,వరలక్ష్మి, జ్యోతి , భీంలింగమ్మ, దేవి తదితరులు పాల్గొన్నారు.

# చింతన లంక అగ్ని బాధితుల సహాయం

**ఉప్పలగుప్తం (నవభూమి)** ఉప్పలగుప్తం మండలం ఎమ్మార్పీఎస్ కమిటీ వారి ఆర్థిక సహాయంతో నాలుగు బీరువాలు 150 కేజీల రైసు ను చింతనలంక గ్రామం వెళ్లి వివిధ గ్రామాల నుంచి వచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలతో కలిసి ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మండల ఎంఆర్పిఎస్ అధ్యక్షుడు సత్తాల దుర్గారావు మాదిగ మండల మాజీ ఎంఆర్పిఎస్ అధ్యక్షులు పలివెల రాంబాబు మాదిగ మరియు రిటైర్డ్ టీచర్ సవరపు కుటుంబరావు సవరపు చంటిబాబు ఉందుర్తి సంజీవ్ కొల్లి కృష్ణారావు సవరపు సుబ్రహ్మణ్యం నవ్వుంద్రు శ్రీను వంగలపూడి గణపతి రావు లంక జీవరత్నం నవ్వులు సవరపు చిరంజీవి లంక మోసి రాజేష్ తదితరులు పాల్గొని వారికి ధైర్యం చెప్పారు



# సీఎం పర్యటనకు భద్రత కట్టుదిట్టం

**బాపట్ల – నవభూమి :** ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు బాపట్ల జిల్లా పర్యటనకు భద్రత కట్టుదిట్టం చేశామని ఎస్పీ తుషార్‌డూడి తెలిపారు. బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాలకు మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు రానున్న నేపథ్యంలో జిల్లా ఇంచార్జి మంత్రి, రాష్ట్ర గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖల మంత్రి కొలుసు పార్థసారథి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్, రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ సీఎం టూర్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు, పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు, చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాలకొండయ్య, జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళిలతో కలిసి జిల్లా ఎస్పీ తుషార్ డూడి గురువారం రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటించే ప్రాంతాలు, సభా వేదిక వద్ద, పాఠశాల తరగతి గదులు, విద్యార్థుల తల్లులకు నిర్వహించే రంగవల్లులు, తండ్రులకు నిర్వహించే టగ్గాఫ్ వార్ పోటీల నిర్వహణ ఏర్పాట్లు, తీసుకుంటున్న భద్రత చర్యలను పరిశీలించారు. అనంతరం హెలిపాడ్ నుండి మున్సిపల్ హైస్కూల్ వరకు ముఖ్యమంత్రి వాహన శ్రేణి వెళ్లే మార్గాన్ని జిల్లా ఎస్పీ తుషార్ డూడి పోలీస్ అధికారులతో క్షుణ్ణంగా పరిశీలించారు. ఎక్కడ ఎటువంటి భద్రత చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ముందస్తుగా తీసుకోవలసిన చర్యల గురించి పోలీస్ అధికారులకు పలుసూచనలు చేశారు. ముఖ్యమంత్రిని ఆహ్వానంచడానికి, కలిసేందుకు ప్రభుత్వం నుండి అనుమతి తీసుకొని హెలిపాడ్ వద్దకు వచ్చే ప్రజాప్రతినిధులు, ముఖ్యమైన వ్యక్తులు వేచిఉండే ప్రదేశం వద్ద తగిన ముందస్తు భద్రతాపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. వారి వాహనాల పార్కింగ్ ప్రదేశంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసుకోవాలని, బాపట్ల మున్సిపల్ ఉన్నత పాఠశాల ప్రవేశ మార్గాలలో ప్రతి



ఒక్కరిని క్షుణ్ణంగా తనిఖీ చేసి ప్రభుత్వం నుండి అనుమతి పొందిన పాస్‌లు, ఆహ్వాన పత్రాలు ఉన్నవారిని మాత్రమే అనుమతించాలని పోలీస్ అధికారులకు సూచించారు. బందోబస్తు విధులు నిర్వహించడానికి వచ్చే పోలీస్ అధికారులు సిబ్బందికి శుక్రవారం ఉదయం పాస్ పోర్టులు జారీచేయాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంయుక్త కలెక్టర్ ప్రఖర్ జైన్, బుడా చైర్మన్ రాజశేఖరబాబు, మాజీ శాసనసభ్యులు చీరాల గోవర్ధన్ రెడ్డి, బాపట్ల, చీరాల డిఎస్పీలు రామాంజనేయులు, మొయిన్ లు, ఇతర పోలీస్ అధికారులు, ఇతర శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మోద కొండమ్మకు వెండి ఆభరణాలు అందజేత

**మాడుగుల డిసెంబర్ 5 నవభూమి** మండలం లోని ఎమ్.కోడూరు గ్రామంలో వెలసీయున్న శ్రీ మోద కొండమ్మ అమ్మవారికి గ్రామానికి చెందిన పలువురు అమ్మవారి కి వెండి ఆభరణాలు విరాళంగా గ్రామ సర్పంచ్ గొల్లవిల్లి సంజీవరావు కు అందజేశారు.గ్రామానికి చెందిన పడాల సూర్యనారాయణ కుమారుడు (న్యాయవాది) పడాల అప్పలనరసయ్య పద్మావతి దంపతుల వారి కుమార్తెలు యోగిత , భూమిక పావు కేజీ వెండి తో అమ్మవారికి కుంకుమ అలంకరించే చేతిని చేయించి గ్రామ సర్పంచ్ సంజీవరావు కు అందజేశారు.అలాగే బెంగుళూర్ కు చెందిన బాలా కృపానిధి కుమారుడు సాలూరు శరత్ కిరణ్ మరో పావు కేజీ వెండి నీ సమర్పించారు.ఈ కార్యక్రమంలో పడాల అప్పల నాయుడు , జల్లి హరి ప్రసాద్ , ఆలయ అర్చకులు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# యువత స్వయం ఉపాధితో ఎదిగి పలువురికి ఉపాధి కల్పించాలి

## టిడిపి బీసీ సాధికార నాయి బ్రాహ్మణుల సంఘం నియోజకవర్గ అధ్యక్షులు కొండ



**దెందులూరు.డిసెంబరు 5 నవభూమి** చదువుకున్న యువత ఉద్యోగాల కోసం ఎదురు చూడకుండా స్వయం శక్తితో వ్యాపార లను ఉపాధి ఏర్పాటు చేసుకుని అభివృద్ధి చెందెందుకు కృషి చేయాలని. టిడిపి నాయి బ్రాహ్మణ సాధికార సంఘం దెందులూరు నియోజకవర్గ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు (కొండ) అన్నారు.నియోజకవర్గంలోని వేగివాడలో హర్ష ప్రాథమిక చికిత్స కేంద్ర ం ను ఓపెన్ చేశారు .ఓపెనింగ్ కి ముఖ్యఅతిథిగా ఏలూరు జిల్లా సాధికార కమిటీ జిల్లా అధ్యక్షుడు కొప్పెర్ల నాగరాజు . దెందులూరు నియోజకవర్గ సాధికార కమిటీ అధ్యక్షులు కొప్పాక వెంకటేశ్వరరావు కొండ . శివ. సత్యనారాయణ .మరికొంతమంది నాయి బ్రాహ్మణ పెద్దలు పాల్గొని స్వయం శక్తితో వ్యాపార అభివృద్ధి చెందాలని శుభాకాంక్షలు తెలిపారు

# జిల్లా పరిషత్ చైర్మన్ దంపతులను పరామర్శించిన పలువురు ప్రముఖులు



**దెందులూరు డిసెంబర్ 5 నవభూమి** బీసీ సంఘం రాష్ట్ర నాయకులు ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ గంటా పద్మశ్రీ మామ. జిల్లా బీసీ సంఘం అధ్యక్షులు జడ్పీ చైర్మన్ భర్త గంటా ప్రసాద్ రావు తండ్రి గంటా రంగారావు ఇటీవల మృతి చెందిన నేపథ్యంలో ఈరోజు జడ్పీ క్యాంపు కార్యాలయంలో ఘంటా ప్రసాద్. పద్మశ్రీలను గౌడ సంఘం జాతీయ సంఘం నాయకులు. పూర్వ గౌడ్ సంఘం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షులు హెూటర్ ఏ గ్రాండ్ హెూటల్ అధినేత చలమోలు అశోక్ గౌడ్. మాజీ ఎమ్మెల్సీ మేకా శేషుబాబు టిడిపి సీనియర్ నేత,ఈడుపుగంటి శ్రీనివాసరావు .ఇటీవలి కాలంలో టీడీపీ నాయకులు గంట ప్రసాదరావు తండ్రి ఘంటా రంగారావు మరణించడం తో జడ్పీ క్యాపు కార్యాలయంలో ఘంటా ప్రసాద్ పద్మశ్రీ దంపతులను పరామర్శించారు రంగారావు చిత్రపటానికి పూలమాలవసి నివాళులర్పించారు.

# రైతులకు స్పింకర్లు పంపిణీ చేసిన కలెక్టర్ విజయ కృష్ణన్

**మాడుగుల డిసెంబర్ 5 నవభూమి** మండలం లోని ఘాటి రోడ్ జంక్షన్ లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ రైతులకు స్పింకర్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ సూక్ష్మ సాగు నీటి పథకం కింద రైతులకు సబ్సిడీ పై స్పింకర్లు అందజేస్తున్నట్లు ఆమె తెలిపారు.ఈ పథకాన్ని రైతులు సద్వినియోగ పరచుకోవాలనీ ఆమె అన్నారు.అలాగే మండలం లోని 18 ఎకరాలకు సంబంధించి ఆరుగురు రైతులకు ఈ పరికరాలు అందజేసినట్లు ఆమె తెలిపారు.ఇప్పటికే పలువురు రైతులు ఈ పథకానికి రిజిస్ట్రేషన్ చేసుకున్నట్లు ఆమె తెలిపారు.ఈ కార్యక్రమం లో ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి నియోజక వర్గం టీడీపీ ఇన్చార్జి పీ వీ జి కుమార్ , మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామా నాయుడు ఎంపీపీ వెంకట రాజారాం కూటమి నాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.



# పుష్పటు చిత్రం వంద రోజులు ఆడడం ఖాయం

## సినిమా ఒక్కసారి చూస్తే మళ్ళీ మళ్ళీ చూడాలనిపిస్తుంది "పుష్ప టు" గూడూరు టౌన్ అల్లు అర్జున్ అభిమాని శ్రీను పుష్ప చిత్రం ప్రారంభం సందర్భంగా కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్న అల్లు అర్జున్ ఫ్యాన్స్ పుష్ప టు చిత్రం సూపర్ హిట్ అంటున్న అల్లు అర్జున్ ఫ్యాన్స్





**గూడూరు,డిసెంబర్ 5,(నవభూమి):**:పుష్ప టు చిత్రం ప్రారంభం సందర్భంగా గూడూరు టౌన్ అల్లు అర్జున్ అభిమాని శ్రీను ఆధ్వర్యంలో సంఘం థియేటర్లో కేక్ కట్ చేసి.. కేకును ఒకరికొకరు తినిపించుకుంటూ.. అల్లు అర్జున్ ఫ్యాన్స్ సంబరాలు జరుపుకున్నారు.ఈ సందర్భంగా గూడూరు టౌన్ అల్లు అర్జున్ అభిమాని శ్రీను మాట్లాడుతూ అల్లు అర్జున్ నటించిన పుష్ప టు చిత్రం సూపర్ హిట్ అవడం ఖాయమని.. 100 రోజులపాటు పుష్ప టు చిత్రం ఆడటం ఖాయమని సంతోషం వ్యక్తం చేశారు.ఒకసారి పుష్ప టు చిత్రం చూస్తే.. మళ్లీ మళ్లీ చూడాలనిపించే చిత్రం పుష్ప టు అని,పుష్ప టు చిత్రానికి ప్రేక్షకుల ఆదరణ పెరుగుతుందన్నారు.ప్రతి కుటుంబ సభ్యులందరూ పుష్ప టు చిత్రాన్ని చూసి.. పుష్ప టు చిత్రాన్ని ఆదరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో వెంకీ, ప్రసాద్,హరి,లక్ష్మణ్, ముత్యాలు,అల్లు అర్జున్ అభిమానులు,తదితరులు పాల్గొన్నారు.

# మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలి

## జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభుమి :** రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హాజరయ్యే మెగా పేరెంట్స్ టీచర్స్ మీటింగ్‌కు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి తెలిపారు. సీఎంఓ నుంచి వచ్చిన సీఎం ప్రోగ్రాం కోఆర్డినేటర్ పి.వెంకటేష్‌తో ఆయన చర్చించారు. అనంతరం బాపట్ల ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ, జిల్లా ఎస్పీ తుషార్ డూడి,మాజీ ఎమ్మెల్యే చీరాల గోవర్ధన్ రెడ్డిలతో కలిసి సీఎం హాజరయ్యే ప్రాంగణాన్ని పరిశీలించారు.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన నేపథ్యంలో పోలీస్ కవాత్ మైదానంలో ఏర్పాటు చేసిన హెలిప్యాడ్ ప్రాంతాన్ని కలెక్టర్,ప్రజా ప్రతినిధులు,అధికారులు పరిశీలించారు.పాఠశాలలోకి సీఎం ప్రవేశించే ద్వారం నుంచి కార్యక్రమం ముగిసే వరకు పాల్గొనే కార్యక్రమాలు పరిశీలించారు. సమస్యలు ఉత్పన్నం కాకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఆయన వెంట జిల్లా రెవెన్యూ అధికారి జి.గంగాధర్ గౌడ్,వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు ఉన్నారు.



# రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన కూటమి నాయకులు

## 23 కోట్ల 59 లక్షలతో రోడ్డు మరమ్మతు పనులు






**మాడుగుల డిసెంబర్ 5 నవభూమి** మండలం లోని ఘటి రోడ్ జంక్షన్ నుంచి గరికబంద వరకు వయా పాడేరు వైపు రాష్ట్ర రోడ్డు భవనాల శాఖ రోడ్డు మరమ్మత్తులు వెడల్పు పనులకు శిలా ఫలకానికి స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రహదారులను మెరుగు పరచడమే లక్ష్యం గా కూటమి ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ , రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పరేషన్ చైర్మన్ ప్రగాఢ నాగేశ్వర రావు , జిల్లా టీడీపీ అధ్యక్షులు బత్తుల తాతయ్య బాబు , రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ , మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు , ఎంపీపీ వెంకట రాజారాం , మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# గోటివాడ అగ్రహారంలో నీటి ట్యాంక్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే బండారు

**మాడుగుల డిసెంబర్ 5 నవభూమి** మండలం లోని గోతివాడ అగ్రహారం గ్రామం లో స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి మంచి నీటి ట్యాంక్ ను ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జల జీవన్ మిషన్ పథకం ద్వారా గ్రామం లోని ప్రతి ఇంటికి కుళాయి ద్వారా తాగు నీటి నీ అందించడం జరుగుతుంది అని అన్నారు.అలాగే కూటమి ప్రభుత్వం ప్రతి ఇంటికి తాగు నీటిని అందించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమం లో రాష్ట్ర కొప్పు వెలమ కార్పొరేషన్ చైర్మన్ పి వి జి కుమార్ , మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు , మాజీ ఎంపీపీ పుప్పాల అప్పలరాజు , నందారపు పానాపతి , ఆర్లి మోది నాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.



## వివాహా వేడుకకు హాజరైన గురురాజ్ దేశయ్



**ఎమ్మిగనూరు, డిసెంబర్ 07(నవభూమి):** వివాహ వేడుకకు టిడిపి మండల నాయకులు హాజరై వధూవరులను ఆశీర్వదించారు.నందవరం మండల కేంద్రంలో చాకలి నాగరాజు కుమారుడు రాజు వివాహం కోట వీధిలో వివాహ వేడుకలో నందవరం మండల టీడీపీ నాయకులు గురురాజ్ దేశయ్ పెళ్లి వేడుకల్లో పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో కే.శివ,శాదిక్, కాజ,దానియెల్ తదితరులు పాల్గొన్నారు.

## అమలాపురంలో ప్రశాంతంగా ఎమ్మెల్సీ ఎన్నికలు








**అమలాపురం. డిసెంబర్5. (నవభూమి ప్రతినిధి)** అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎమ్మెల్సీ ఎన్నికలు ఉదయం మంద కోడిగాప్రారంభమై మధ్యాహ్నానికి ఊపు అందుకుంది. జిల్లా కేంద్రమైన అమలాపురం జిల్లా పరిషత్ హై స్కూల్ లో ఏర్పాటు చేసిన ఎన్నికల పోలింగ్లో ఓటర్లు వచ్చి ఓటు హక్కుని వినియోగించుకున్నారు . మధ్యాహ్నం వరకు పెద్దగా ఓటర్లు రాలేదు మధ్యాహ్నం భోజనం విరామం తర్వాత ఓటర్లు అధిక సంఖ్యలో పాల్గొని ఓటు హక్కును వినియోగించుకున్నారు అమలాపురం డి.ఎస్.పి. ప్రసాదరావు ఆధ్వర్యంలో పటిష్టమైన పోలీసు బందోబస్తు నిర్వహించి ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు నిర్వహించారు.

## మెడికల్ డిపార్ట్మెంట్
# సమస్యలు పరిష్కరించండి

- ఆదివాసి మెడికల్,హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్








**చింతూరు నవభూమి న్యూస్ :** ఆదివాసి మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ చింతూరు డివిజన్ కమిటీ అధ్వర్యంలో చింతూరు ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ని మరియు చింతూరు డివిజన్ డిప్యూటీ డి యం హెచ్ ఓ కి అసోసియేషన్ సభ్యులు కలిసి డివిజన్ లోని మెడికల్ డిపార్ట్మెంట్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న పలు రకాల సమస్యలపై వినతి పత్రాన్ని ఇవ్వడం జరిగింది. వినతి పత్రంలోని కొన్ని ముఖ్యమైన అంశాలను తెలుపుతూ గత 4 సం రాలు నుండి సీనియర్ అసిస్టెంట్స్ లేకపోవడం వలన ఉద్యోగులు సర్వీస్ విషయాలకి సంబంధించి అనేక ఇబ్బందులు పడుతున్నారు. పీహెచ్ సి లలో ముగ్గురు మాత్రమే స్టాఫ్ నర్సెస్ ఉండటం వలన ఒకరు సెలవు మీద వెళితే మిగిలిన ఇద్దరు 12 గంటలు డ్యూటీ చేయాల్సి వస్తుంది కాబట్టి అదనంగా ఇంకా ఒక స్టాఫ్ నర్సు ను ఏర్పాటు చేసేలా ప్రభుత్వానికి తెలియజేయాలని కోరటం జరిగింది.సచివాలయం ఏ.ఎన్.ఎం ఉద్యోగస్తులను పంచాయతీ రాజ్ శాఖ అదనపు వర్కులను చేయించడం (పెన్షన్లు ఇవ్వడం, హౌస్ సర్వే చేయడం) వంటివి చేపిస్తున్నారని, అలా చేయకపోతే జీతల ఆపేస్తామని డి డి ఓ( పంచాయితీ కార్యదర్శి ) లు బెదిరించడం జరుగుతుందని, ఇది మంచి పద్ధతి కాదు. గవర్నమెంట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్ ఫ్యామిలీ వెల్ఫేర్ కమీషనర్ వారు ఏ ఎన్ ఎం లను వేరే ఇతర పనులు చెపించవద్దు అని చెప్పి కలెక్టర్లకు మరియు డి యం హెచ్ ఓ లకి లెటర్ పంపించిన, వాటినీ అమలు చేయకుండా ఏ ఎన్ ఎం లను పింఛను పంపిణీ చేయించడం, ఇంటి సర్వేలు చెపించడం లాంటివి చేస్తున్నారు. దీని వలన హెల్త్ డిపార్ట్మెంట్ కార్యక్రమాలకి ఇబ్బంది కలుగుతుంది . అత్యవసర సేవల చేయడంతో ఆటంకం కలుగుతుంది. కాబట్టి ఆంధ్రప్రదేశ్ కమీషనర్ అఫ్ ఫ్యామిలీ వెల్ఫేర్ వారు ఇచ్చిన గైడ్ లైన్స్ ఆధారంగా చేసుకొని కలెక్టర్ లు మరియు ఐటిడిఎ పీవో లు అత్యవసర పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని ఏ ఎన్ ఎం లకు వేరే పనులు చెపించకుండా చూడాలనీ కోరటం జరిగిందని అన్నారు. ఇవే కాకుండా 11 రకాల సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అధికారులకు అందజేయడం జరిగిందని తెలీయ జేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు టి జోగారావు, రాష్ట్ర కోశాధికారి కరక అర్జున్, డివిజన్ అధ్యక్షులు తోడం కోటేశ్వర రావు, డివిజన్ వైస్ ప్రెసిడెంట్ అది లక్ష్మి, దివిజన్ సహాయ కార్యదర్శి బి శశికళ, ధర్మేంద్ర తదితరులు పాల్గొన్నారు.

## 15చలో మాల మహాగర్జన గుంటూరు
# విజయవంతం చేయండి

### వివిధ మాలదళిత సంఘాలు పిలుపు

**ఉప్పలగుప్తం (నవభూమి)** మండల పరిషత్ ఆఫీస్ పక్కన గల బాలయోగి పార్కు నందు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా మాల మహానాడు జేఏసీ ఆధ్వర్యంలో ఉప్పలగుప్తం మండల మాల మహానాడు జేఏసీ కమిటీ సమక్షంలో చలో గుంటూరు కరపత్రం విడుదల చేయడం జరిగింది. ఉప్పలగుప్తం మండల మాలమహానాడు అధ్యక్షులు కొంకి వెంకట బాబ్జి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో పెద్దలు ముఖ్య అతిథులు పెయ్యిల పరశురాముడు జల్లి శ్రీనివాసరావు నాతి శ్రీనివాసరావు మొదలగు పెద్దలు హాజరై డిసెంబర్ 15 న చలో గుంటూరు నల్లపాడు లో జరిగే మాలల మహాగర్జన సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల జేఏసీ నాయకులు కుంచే బాబులు బడుగు శ్రీనివాస్ తాళ్ల రవి లలిత పోలినాటి వెంకటేశ్వరరావు గెద్దాడ బుద్ధరాజు ధోనిపాటి అశోక చక్రవర్తి బొంతు రమణ మెండి డేవిడ్ అంబేద్కర్ పోతుమూడి రవికుమార్ దేవరపల్లి రాంబాబు విప్పర్తి సత్యనారాయణ ఐతాబత్తుల సువర్ణరాజు వెండి రమేష్ ములపర్తి శ్రీను కోటు%శీ% లోవరాజు వస్కా మల్లేశ్వరరావు నడింపల్లి సుబ్బరాజు, నాగబత్తుల కొండబాబు జనుపల్లి సంపత్ కుమార్ నక్క పండు చెటగాళ్ల బాలయోగి అయితాబత్తుల ఉదయరాజు తదితరులు పాల్గొన్నారు.

